జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | గురువారం 21 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 106 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలను చెల్లించాలి



తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్ చేశారు.

పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలను చెల్లించాలని, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్

4

## ఉపాధి హామీ పనులు, అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి



5

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ �credits ఒ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, ఎస్ఇఆర్పి సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ గిరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం (నరేగ) కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.

## ఎన్నారైల సంక్షేమం..రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్యకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కృషి



3

గుంటూరు జిల్లా తాడేపల్లి

- కీలకంగా మారనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఏపీ పర్యటన
- మొదటి రోజు ఏపీ ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కమిటీ భేటీ
- రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 లక్షల వలసదారులు
- రెండు రాష్ట్రాల పరస్పర సహకారంతో ఎన్నారై ల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి
- తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ కమిటీని సాదరంగా ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం
- ప్రతి దేశంలో ప్రతినిధులను పెట్టే విధానం,ప్రత్యేక ౘూాచీ=ు సొసైటీ ఏర్పాటు,జిల్లాకో చీ=× సెల్ ఆలోచన ఆమోదయోగ్యమైనవి
- తెలంగాణ ఎన్నారై విధాన రూపకల్పనలో ఏపీ పర్యటన కీలకం
- రెండు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు సాగేలా ఇరుపక్షాల చొరవ
- గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టీకరణ
- తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ తొలి పర్యటన ఏపీలోనే కావడం పట్ల హర్షం

## సత్య కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)**



మే 22న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న జిల్లా స్థాయి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం పరిశీలించారు.

కార్యక్రమం సజావుగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేదిక ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయం, తాగునీటి వసతి మరియు ఇతర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఏసీ ఎల్బీ గిరి, జెడ్పీ సీఈఓ చందర్, డీపీఓ మురళి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జంగంపల్లి శాకంబరి రైస్ మిల్లును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)**



బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జంగంపల్లి గ్రామంలోని శాకంబరి రైస్ మిల్లును సందర్శించి, ధాన్యం కొనుగోలు ,అన్‌లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా పీపీసీల వద్ద పెండెన్సీ తగ్గించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత పీక్ ప్రొక్యూర్‌మెంట్ సీజన్ , వర్షాల అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వాహనాల క్లియరెన్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ నుండి సుమారు 85 శాతం బాయిల్డ్ రైస్ అలొకేషన్ ముందుగానే అందినందుకు మిల్లర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడం మరియు వాహనాల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, , జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డిసిఎస్ఓ), డీఎం సివిల్ సప్లైస్, తహసీల్దార్ డీటీసీఎస్ , తదితరులు పాల్గొన్నారు.

## ఖాకిల మానవత్వం




వర్షాన్ని సైతం లెక్క చేయని ఎస్ ఐ కొండా విజయ్

**బీబీపేట్ ప్రజా జ్యోతి 20** బీబీపేట్ మండలంలో మంగళవారం రోజున రాత్రి కురిసిన అకాల వర్షం మరియు భారీగా వీచిన ఈదురు గాలలకు సీతారాంపల్లి నుండి తుజల్ పూర్ వరకు రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయని విషయం తెలుసుకున్న ఎస్ ఐ కొండా విజయ్ వెంటనే స్పందించి సిబ్బంది తో కలిసి అక్కడకు చేరుకున్నారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సిబ్బందితో కలిసి స్వయంగా శ్రమించి రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు.అనంతరం రాకపోకలను పునరుద్దరించారు .వీరి మానవతా దృష్తదానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మెడికల్ షాప్‌ల బంద్




ఈ-ఫార్మసీ(ఆన్ లైన్ లో మందుల విక్రయం)విధానాన్ని నిరసిస్తూ నిరవధిక బంద్

**ప్రజా జ్యోతి, ఏర్గట్ల:** దేశ వ్యాప్తంగా ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏర్గట్ల మండల వ్యాప్తంగా మెడికల్ షాప్ యజమానులు బుధ వారం స్వచ్ఛందంగా దుకాణాలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు మెడికల్ షాపులు మూతపడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఫార్మసీ రంగానికి సంబంధించిన వివిధ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఆన్‌లైన్ మరియు అనధికార మందుల విక్రయాలను అరికట్టాలని, అర్హత కలిగిన ఫార్మసిస్టులకే ఔషధ విక్రయ అనుమతులు ఇవ్వాలని వారు కోరారు. మెడికల్ షాప్ నిర్వాహకులు మాట్లాడుతూ, చిన్న వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.బంద్‌కు మండలంలోని మెడికల్ షాప్ యజమానులు, ఫార్మసిస్టులు మద్దతు తెలిపారు. అనంతరం తమ డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు.

## అక్రమ నిర్మాణాలు ఆపాలని గ్రామ సర్పంచ్ కు, సెక్రెటరీకి వినతిపత్రం అందజేసిన గ్రామ ప్రజలు



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 20** బాల్కొండ మండల కేంద్రంలో గుట్టమీద ఆంజనేయ ఆలయ భూమి లో అక్రమ నిర్మాణం ను ఆపాలని బాల్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్, సెక్రటరీ పాలకమండలి వారికి ఆలయాకమిటి గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. 1382 సర్వే నెంబర్ గల భూమిలో నిర్మాణం కోసం ఫెక్ డాక్యుమెంట్ లు సమర్పించిఅక్రమ నిర్మాణం చేయుటకు సయ్యద్ రియాజ్, రవికిరణ్ గౌడ్ లు పునుకున్నారు.ఈ ఇరువురి అక్రమానిర్మాణానికి ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని, తదుపరి కోర్టు ఉత్తరువులు వచ్చేవరకు నిర్మాణం జరగకుండా చూడాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో గుట్టమీద హనుమాన్ కమిటీ వీడీసీ సభ్యులు గుంద్రత్తి నడిపి పోశెట్టి, కుమ్మరి గంగాధర్,గడ్డం రవి గోపు గంగాధర్,కడ్తల్ పెద్ద రాజేశ్వర్ మరియు గ్రామ పెద్దమనుషులు,గ్రామప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రంలి

**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 20** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మెరకు బాల్కొండ మండల భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బాల్కొండ ఎం ఆర్ ఓ శ్రీనివాస్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నూతుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు అరుగాలం పండించిన వరి మొక్కజొన్న పంట ధాన్యన్ని వెంటనే ఎటువంటి తరుగులేకుండా కొనుగోలు చేయాలి.రానున్న ఖరీఫ్ సీజన్ లో ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులు పంట పండించేందుకు స్వేచ్ఛను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు అంబటి నవీన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆరెపల్లి నర్సయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు తోట చిన్నయ్య, బీజేపీ మండల ఉపాధ్యక్షులు కాల రవి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు చేపూర్ గంగాధర్,ఐటీ సెల్ మండల కన్వినర్ కొత్తింటి రాకేష్,మాజీ ఎంపీటీసీ యెంగంటి లింగాగౌడ్ అంబటి నడ్పి గంగారాం,బీజేపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ కు సన్మానం



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మె 20** భీంగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మల్లెల లక్ష్మణ్ ని మండల పాస్టర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ నూతన అధ్యక్షులను అభినందించి ఆశీర్వదించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ బోయిడి సుధాకర్. గౌరవఅధ్యక్షులు పాస్టర్ దాసరి శామ్యూల్, జనరల్ సెక్రటరీ పాస్టర్ పిలోమోన్ కైరా, ట్రెజరర్ పాస్టర్ నెల్సన్, పాస్టర్ తొగరి సామ్యూల్, పాస్టర్ డానియల్ ఇతర సేవకులు పాల్గొనడం జరిగింది

## రావుట్లలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన : సర్పంచ్ కొడిగెల రాజ్ కుమార్



**సిరికొండ( ప్రజా జ్యోతి ) మే 20** సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో 15 ఫైనాన్స్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని నిధులతో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో 5వార్డ్ లో సీసీ డ్రైనేజీ పనులు మరియు చెరువు కట్టపై బతుకమ్మ గాడి దగ్గర మరమత్తు పనులు చేపడుతున్నామని సర్పంచ్ కొడగల రాజకుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ వీ డీసీ చైర్మన్ నత్తి భూమయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డోంగ్లిలో ప్రారంభమైన జొన్న కొనుగోలు కేంద్రం

**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి** మే 20 రైతులకు ఊరట కలిగించే విధంగా డోంగ్లి మండల కేంద్రంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో ప్రభుత్వం జొన్న కొనుగోలుకు అనుమతి ఇవ్వడంతో సహకార సంఘం ఆవరణలో కేంద్రాన్ని ప్రారంభించారు. సహకార సంఘం అధ్యక్షుడు రమేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి, పూజలు నిర్వహించి, జొన్నలను తూకం వేసి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. రైతులకు క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర లభించడం వల్ల ఆర్థికంగా మేలు జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానంద్ దేశాయి, ప్రత్యేక అధికారి రమ్యా, సర్పంచ్‌లు యూనుస్ పటేల్, సంగ్రామ్ పటేల్, బస్వరాజ్ పటేల్, నాయకులు అడ్వకేట్ బస్వరాజ్ పటేల్, విలాస్ పటేల్, ధనంజయ్ పాటిల్, ఓంకార్ పాటిల్, శివారెడ్డి, తహసిల్దార్ రంజిత్, ఏవో శివకుమార్, ఏఈవో గజానంద్, కార్యదర్శి బాబురావ్ పటేల్, ఉప కార్యదర్శి వీరేష్, సిబ్బంది ఇర్వంత్, అంజయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## ఉప్లూర్ గ్రామంలో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం



**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి )** మే – 20 ?ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరియు "మన ఊరు – మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉప్లూర్ గ్రామంలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జి. మధుకర్ గ్రామస్తులకు సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీటీవీ వ్యవస్థలు 24 గంటల నిఘా ద్వారా సంఘ వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అలాగే నేరాల నియంత్రణ మరియు దర్యాప్తులో పోలీసులకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ?ఈ కార్యక్రమం ద్వారా "కమ్యూనిటీ పోలీసింగ్" వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలో, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## వడదెబ్బ నుంచి రైతులకు రక్షణే లక్ష్యం పాడి సెంటర్ తనిఖీలో ఎమ్మార్వో బాలయ్య



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 20 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో బాలయ్య బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా కేంద్రంలోని ధాన్యం కొనుగోలు విధానం రైతులకు అందుతున్న సౌకర్యాలు ధాన్యం తరలింపు పరిస్థితులపై పరిశీలించారు. అనంతరం ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ వచ్చే రెండు మూడు రోజుల్లో వేసవి ఎండలు తీవంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వడదెబ్బకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరగా రైస్ మిల్లకు తరలించే చర్యలు చేపట్టాలని సొసైటీ సిబ్బందికి ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ముఖ్యంగా ట్రాన్స్పోర్ట్ విషయంలో సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు త్రాగునీరు టెంట్ మౌలిక వసతులు కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## జీలుగా విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి..

అధ్యక్షులు పరుచూరి సంఘామేశ్వర్ రావ్



**రుద్రూర్, మే 20 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని రాయకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బుధవారం 50% సబ్సిడీతో జీలుగా విత్తనాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పరుచూరి సంఘమేశ్వర్ రావు మాట్లాడుతూ.. రైతులు జీలుగా విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్,పట్టాపాస్ బుక్ జిరాక్స్, తీసుకొని ఏఈఓ దగ్గర పర్మిట్ జనరేట్ చేసుకొని రాయకూర్ సంఘానికి వచ్చి 30 కేజీల బస్తా ధర =ం. 2452.50/– చెల్లించి తీసుకోగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు తోట అరుణ్ కుమార్,ఏఈఓ వెంకటేష్,మాజీ ఎంపీటీసీ హన్మంత్ రావు,సంఘ పరిధిలోని గ్రామాల రైతులు తాటే నితిన్,కోర్బ సాయిలు,తోట వెంకటేశం, కాసుల పోశెట్టి,సంఘ మాజీ కార్యదర్శి గంగారాం,సంఘ సెక్రటరీ ఎర్రోళ్ల సాయికిరణ్,సంఘ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి మండలంలో జనగణ సర్వే పై సమీక్ష సమావేశం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )** మే. 20 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఈరోజు జనగణ సర్వే సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇనుమ రైటర్ల సహకారంతో ఇంటింటి జనగణ సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని. అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయాలని సూపర్వైజర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్ ఐ జి పి ఓ లు అధికారులు టీచర్లు పాల్గొన్నారు

# బాల్కొండ లోని ఎన్టీఆర్ కాలనీ వాసులు సర్పంచ్కు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది



**ప్రజా జ్యోతి, బాల్కొండ మే 20** బాల్కొండ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీ ఏర్పడి 30 సంవత్సరాలు గడుస్తున్నా కనీస సౌకర్యాలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. గత 30 సంవత్సరాలుగా బాల్కొండలో ఎందరు సర్పంచులు మారిన బాల్కొండలోని ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ,సిసి రోడ్లు మారడం లేదు ఇందుకు కారణం ఏమిటంటే కొందరు కబ్జాదారులు ఎన్టీఆర్ కాలనీలోని ప్లాట్స్ను కబ్జా చేసుకుని అక్కడ నివసిస్తున్నారు. ఈ కాలనీలో గత రెండు సంవత్సరాల ముందు నిజామాబాద్ నుంచి గవర్నమెంట్ అధికారులు వచ్చి వారు సర్వే చేసి ఎన్టీఆర్ కాలనీలో అనేక అవకతవకలు ఉండటం వలన వారు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయారు. ఆ కాలనీలో కొందరు నాయకులు వారి వారి ప్రైవేట్ ప్లాట్స్ను కాపాడుకోవడానికి చూస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. వారి వలన ఎన్టీఆర్ కాలనీవాసులు గత 30 సంవత్సరాలుగా రోడ్లు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నరకయాతాన అనుభవిస్తున్నారు. ఎన్టీఆర్ కాలనీలో 30 ఫీట్ల రోడ్లను వాటికి డ్రైనేజీలు కట్టలేక పోతున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించి కాలనీ వాసులకు న్యాయం జరిగేలా చేయాలని గ్రామ సర్పంచ్, ఎమ్మార్వో చూడాలని కాలనీవాసులు వాపోతున్నారు. గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యే,మాజీ మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి ఎన్నో నిధులు బాల్కొండకు ఇచ్చిన అనేకమంది సర్పంచులు ఎన్టీఆర్ కాలనీ పట్టించుకోలేకపోయారు. ఇప్పటికైనా దయ తలచి కాలనీని అభివృద్ధి పథంలో నడిపియాలని ముందుగా డ్రైనేజీ వ్యవస్థను రోడ్డు వ్యవస్థను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఎన్టీఆర్ కాలనీ వాసులు బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా కాలనీవాసుల యందు దయ తలచి ఎన్టీఆర్ కాలనీ అభివృద్ధి పదంలో నడిపిస్తారని కాలనీవాసులు ఎదురుచూస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ కాలనీవాసులు పాల్గొని సర్పంచ్కు మెమోరాండం సమర్పించడం జరిగింది.

# నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

యం.రాజేష్ చంద్ర,



**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అవసమగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు బుధవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ, ప్రతి కేసులో సాక్షులు మరియు ముద్దాయిలకు సమన్లు తప్పనిసరిగా అందేలా చూసి త్వరగా నేరస్తులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై గట్టి నిఘా ఉంచాలి అని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసులపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించి, అన్ని కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు.

పాత పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై జరిగే నేరాలపై వేగవంతమైన విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బెట్టింగ్‌ను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నారైల సంక్షేమం..రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్యకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి కృషి

గుంటూరు జిల్లా తాడేపల్లి

కీలకంగా మారనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ఏపీ పర్యటన

మొదటి రోజు ఏపీ ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కమిటీ భేటీ

రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 50 లక్షల వలసదారులు

రెండు రాష్ట్రాల పరస్పర సహకారంతో ఎన్నారై ల సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి

తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ కమిటీని సాదరంగా ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వం

ప్రతి దేశంలో ప్రతినిధులను పెట్టే విధానం,ప్రత్యేక ఞూాచీ= సొసైటీ ఏర్పాటు,జిల్లాకో చీ=× సెల్ ఆలోచన ఆమోదయోగ్యమైనవి

తెలంగాణ ఎన్నారై విధాన రూపకల్పనలో ఏపీ పర్యటన కీలకం

రెండు రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు సాగేలా ఇరుపక్షాల చొరవ

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టీకరణ

తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ తొలి పర్యటన ఏపీలోనే కావడం పట్ల హర్షం







**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి )మే 20**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త ఎన్నారై విధివిధానాల రూపకల్పనలో ఆంధ్రప్రదేశ్ పర్యటన కీలకంగా మారనుందని.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో పర్యటించారు. ఈ నెల 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు సాగనున్న పర్యటనలో భాగంగా మొదటి రోజు అడ్వైజరీ కమిటీ చైర్మన్ డా.బిఎం వినోద్ కుమార్ , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో భేటీ అయ్యారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా తాడేపల్లి లో గల ఞూాచీ= సొసైటీ కార్యాలయంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఞూాచీ= అధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమూరు విజయ్ కుమార్, సిఈఓ కృష్ణ మోహన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాల పై చర్చించారు. ఏపీ ప్రభుత్వం ఎన్నారై సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న విధివిధానాలను మంత్రి,సదరు సిఈఓ కూలంకషంగా వివరించారు. ఎన్నారై ల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించే విధివిధానాల రూపకల్పనలో ఏపీ ప్రభుత్వం,తమ మంత్రిత్వ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. త్వరలోనే ఞూాచీ= టవర్ నిర్మాణం నిర్మాణ దశలో ఉందని త్వరలోనే పూర్తి చూసుకుంటుందన్నారు. దాని ద్వారా దాదాపు 5 నుండి 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారుగా 50 లక్షల మంది వలసదారులున్నారని దీని ద్వారా ప్రభుత్వానికి 30 వేల పైచిలుకు రెమిటెన్స్ రావడంతో పాటు విదేశాల్లో మన రాష్ట్రాల యొక్క ప్రాధాన్యతను పెంపొందించడంలో ఆస్కారం ఉంటుందన్నారు. వాళ్ళంతా మనవాళ్లే కాబట్టి వారి సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అని చెప్పారు. అటు మంత్రి తన వ్యక్తిగత జీవితంలో చదువు, ఉద్యోగం రీత్యా విదేశాల్లో గడిపిన కాలంలోని అనుభవాలను పంచుకున్నారు.

ఈ మేరకు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని.. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై కొత్త పాలసీని రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వివిధ రాష్ట్రాల పర్యటనలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో ఎన్నారై సంక్షేమానికి విధివిధానాల రూపకల్పనకు ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందన్నారు.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నారై ల కొరకు అమలు చేస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. ఎన్నారై ల కొరకు ఇతర దేశాల్లో ప్రత్యేకంగా ప్రతినిధులను నియమించడం, ఎన్నారైలను ఏకతాటిపై తీసుకురావడానికి ఞూాచీ= సొసైటీ ఏర్పాటు చేయడం, ప్రతి జిల్లా కలెక్టరేట్ లో చీ=× గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి రెవెన్యూ పోలీసు సిబ్బందిని కేటాయించడం,24 గంటల పాటు సహాయ కేంద్రం,పంజాబ్ రాష్ట్ర స్ఫూర్తితో ఏపీ పోలీస్ చీ=× సెల్ ఏర్పాటు, ప్రత్యేక మంత్రిత్వ శాఖ,పరిమితులు లేకుండా ప్రవాసాంధ్ర బీమా తదితర ప్రధాన అంశాలు ఆమోదయోగ్యంగాను, అభినందించదగినవి అని కొనియాడారు.

అనంతరం తెలంగాణలో గల్ఫ్ కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు . అనారోగ్య సమస్యలు మరి ముఖ్యంగా తెలియని నేరాలకు జైలు శిక్ష అనుభవించడం, బాధితుల కుటుంబ సభ్యుల ఎదుర్కొంటున్న ఇతరత్రా సమస్యలను గురించి వివరించారు. అనుకొని సంఘటనల్లో మృతి చెందితే పార్థివదేహాన్ని తరలించడంలో ఎదుర్కొంటున్న సమస్యను గుర్తుచేశారు.

వీటన్నింటిని అధిగమించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అడుగులు వేస్తుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నారైలకు తలెత్తే సమస్యలను ఇరుపక్షాల సహకారంతో సమిష్టిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

విదేశాలకు వెళ్లే ముందు పకడ్బందీగా ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరముందని పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఞూాచీ= ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారులు వేమూరు రవికుమార్, సీఈఓ డా.కృష్ణ మోహన్ తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు లతో పాటు మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక సహకారం కార్పొరేషన్ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, ప్రొఫెసర్లు జునుగురు శ్రీనివాస్, విజయ్ కొర్రా, ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన వరి ధాన్యం తరలించాలి

మండల తాసిల్దార్ కు బట్టపూర్ ఉపసర్పంచ్ మూడు దయానం వినతిలి



**ప్రజా జ్యోతి,ఏర్గట్ల :** మండలంలోని ఏర్గట్ల, తాళ్ళ రాంపూర్ సొసైటీ ల పరిధిలోని ఎనిమిది గ్రామాలలో రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి పంటను రెండు సొసైటీలు కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం వరకు సరైన విషయం కానీ వెంటనే లారీలు,తదితర వాహనాలను ఏర్పాటు చేసి వరి బస్తా లను తరలించాలని కోరుతూ మండలంలోని బట్టాపూర్ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ తాహసిల్దార్ మల్లయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి దిగుబడి కొన్నిచోట్ల సొసైటీ ల ద్వారా హమాలీలు బస్తాలు నింపుతున్నారని, మరికొన్ని చోట్ల వరి దిగుబడి ను హమాలీల కొరత ఉండడం తో వరిను బస్తాల్లో నింపకుండా అలాగే ఉన్నాయని దీనితో రైతులు ఇబ్బంది కి గురవుతున్నారని,ఇప్పటివరకు నింపి సిద్ధం చేసిన వరి బస్తాలను లారీలను ఏర్పాటు చేసి వెంటనే తరలించాలని దీనితో పాటు ఇప్పటివరకు బస్తాలు నింపని వాటిని కూడా సొసైటీల ద్వారా హమాలీల సంఖ్య పెంచి వరిని బస్తాల్లో నింపించి వాటినీ కూడా తరలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతే గాక బట్టా పూర్ తో పాటు పలు గ్రామాల్లో హమాలీల కొరత ఎక్కువ గా ఉందని హమాలీల సంఖ్య లారీల సంఖ్య పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ం

# నూతన ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** స్కూల్ తండా గ్రామ పంచాయతీలో నూతన ఐమాక్స్ లైట్ల ఏర్పాటు చేయడం జరిగింది. స్కూల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని 1వ వార్డు మరియు 6వ వార్డ్ లో నూతన ఐమాక్స్ లైట్లు గ్రామ సర్పంచ్ బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి దిశగా వీధులలో వెలుగులు ప్రసరించే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఐమాక్స్ లైట్లు ప్రజలకు రాత్రి సమయంలో భద్రతతో పాటు సౌకర్యాన్ని కల్పించనున్నాయి. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షాతిరేకంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగావత్ రమేష్,వార్డ్ సభ్యులు సరిత, రంజిత్, భూలి బాలు నాయక్, లలిత నరేష్, సంతోష్, తిరుపతి, సుజాత భోజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగుతాయని సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైతు పక్షపాతి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

చొరవతో జొన్న రైతులకు ఊరట



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )** 20 మే జుక్కల్ నియోజకవర్గంలో జొన్న సాగుచేసిన రైతుల కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చొరవ తీసుకున్నారు. కామారెడ్డి జిల్లాలో జొన్న కొనుగోలుకు ఇప్పటివరకు అనుమతులు లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోయే పరిస్థితి ఉండేది. ఆయన కృషి, పట్టుదలతో జొన్న కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. జుక్కల్ నియోజకవర్గం అత్యధికంగా జొన్న సాగు విస్తీర్ణం, దిగుబడి వివరాలతో ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మార్కెటింగ్ శాఖ మంత్రిని, అధికారులను వరుసగా కలిశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతుల గోడు వినిపించారు. పంట చేతికొచ్చినా కొనేవారు లేక రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పట్టుదలతో ప్రభుత్వం దిగొచ్చి జుక్కల్ నియోజకవర్గంలో జొన్న కొనుగోలు కేంద్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అనుమతులతో బుధవారం జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి, మొదటి బస్తాకు తూకం వేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభంతో క్వింటాల్‌కు ప్రభుత్వ మద్దతు ధర 3,699 లభిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దళారుల మోసాలకు చెక్ పడుతుందని, గిట్టుబాటు ధరతో పాటు తూకంలో మోసం లేకుండా నేరుగా డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని స్థానిక రైతులు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు

# ఇందిరమ్మ గృహాల పరిశీలన



**రామారెడ్డి మే 20 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని అదేవిధంగా పూర్తయిన ఇళ్లను, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోకి లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్,ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, సెక్రెటరీ సత్యవతి, లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలను చెల్లించాలి

**తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్ చేశారు.**

**పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ కార్మికులకు వెంటనే బకాయి జీతాలను చెల్లించాలని, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్ చేశారు.**



**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి )** మే 20ం బుధవారం నాడు గ్రామ పంచాయతీ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తు డిపివో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: గ్రామాల్లో పారిశుద్యం పనులు చేసే కార్మికులకు వేతనాలు అంధక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు అన్నారు. జిల్లావ్యాప్తంగా గ్రామపంచాయతీ పని చేస్తున్న వర్కర్స్ కు రెండు మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. గత రెండు రోజుల క్రితం కొన్ని గ్రామాలకు ఒక నెల జీతం మాత్రమే చెల్లించారు ఎక్కువ గ్రామాల్లో మూడు నెలల వేతనాలు పెండింగ్లోనే ఉన్నాయి గ్రామపంచాయతీలో డబ్బులు లేవు జీతాలు ఇవ్వలేము అని అధికారులు చెబుతున్నారు. వివిధ గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 15 ఫైనాన్స్ నుంచి విడుదలలో చేసిన డబ్బులు ప్రతి గ్రామపంచాయతీల్లో ఉన్నాయి. గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాల కోసం వాడుకోవద్దని రాష్ట్ర గ్రామ పంచాయతీ రాజ్ కమిషనర్ గారు 15 ఫైనాన్స్ నుండి వర్కర్స్ కు జీతాలు చెల్లించవద్దని సర్కులర్ వచ్చిందని అందుకే ఇవ్వట్లేదని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీడీవోలు అంటున్నారు పై ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నామని మాకు తెలియజేస్తున్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి పచ్చదనం వెలిసిన దానికి ప్రజలకి మంచిని అందించడంలో ప్రజలకి ఆరోగ్యకరంగా ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికులు క్రియాశీలకంగా పని చేస్తున్నారు. అలాంటి వర్కర్స్ కు గ్రామ పంచాయతీల్లో డబ్బులు పెట్టుకొని కూడా జీతాలు ఇవ్వకపోవడం దారుణం.

గ్రామపంచాయతీ వర్కర్లకు వస్తున్న అరా, కొర జీతం చాలా తక్కువగా ఉన్నది. అది కూడా ప్రతి నెల సక్రమంగా రాకపోవడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. దీనితో అన్నామో రామ చంద్ర అనాల్సిన దుస్థితి నెలకొన్నది. కుటుంబ అవసరాలు తీరడం లేదు. కొన్ని గ్రామాలలో కొత్తగా వచ్చిన సర్పంచులు గ్రామపంచాయతీ వర్కర్స్ ను ఆదివారం కూడా పనిచేయాలని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేయాలని లేకపోతే పని నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. భయవంతులకు గురి చేస్తున్నారు.

వర్కర్స్ గ్రామాలలో వివిధ మురికి పనులు చేస్తున్నారు వర్షాకాలం సమీపిస్తున్న వారికి రక్షణ సామాగ్రి మరియు సానిటరీ వస్తువులు సబ్బులు,బ్లౌజులు,డెటాల్ వంటి వస్తువులు ప్రతినెల తప్పనిసరిగా ఇవ్వాలి.

పై సమస్యలు పరిష్కరించి కార్మికులకు నెల నెల క్రమం తప్పకుండా వేతనము ఇవ్వాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. గత్యంతరం లేని పరిస్థితిలో ఆందోళనకు పూనుకుంటాం అని ఆయన హేచ్చరించారు. కార్యక్రమంలో

వి సత్తేవ్వ(రాష్ట్ర నాయకురాలు ), తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఙఖజ×)

నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా నాయకులు అరవింద్

(జిల్లా నాయకులు ),ఒడ్డెటి ఆశన్న (ధర్పల్లి మండల అధ్యక్షులు ),కే రాజన్న

(సిరికొండ మండల అధ్యక్షులు),టి జగన్

(మండల నాయకులు )

తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్‌లో జొన్న కొనుగోలు కేంద్రాలు షురూ.. మద్దతు ధర ఎంతంటే?

**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.**



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )**20 మే బిచ్కుంద (కామారెడ్డి) జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, మొహమ్మద్ నగర్, పుల్కల్, పత్ల పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు సేవ సహకార సంఘలలో బుధవారం జొన్న కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. బిచ్కుంద మార్కెట్ కమిటీ ఆవరణలో మార్క్ ఫేడ్ ఆధ్వర్యంలో రైతు సేవ సహకార సంఘం అధ్యక్షుడు నల్చార్ బాలు శ్రీహరి, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి ల చేతుల మీదుగా కేంద్రాన్ని ప్రారంభించగా మున్సిపల్ చైర్మన్ సీమ సెట్కార్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులు పండించిన జొన్న పంట కు క్వింటాలుకు 3.699 రూపాయల ప్రభుత్వం మద్దతు ధర కల్పించడం జరిగిందని రైతులు మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ జొన్న పంట ను విక్రయించాలని రైతులకు సూచించారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం పట్ల కొంత సంతృప్తి ఉన్న ఎకరానికి 10 క్వింటాల్ చొప్పున కొనుగోలు చేయాలని షరతు విధించడం పట్ల కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పంట దిగుబడి రైతులు ఊహించని విధంగా దిగుబడి ఎక్కువగా రావడంతో ప్రభుత్వం 10 క్వింటాల్ కు పరిమితి విధించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల శ్రేయస్సు కోరి ప్రభుత్వం 10 క్వింటాల్ కు బదులు 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో మిగిలిన పంటను విక్రయించేందుకు మధ్య దళారులను ఆశ్రయించి రైతులు మోసపోయే అవకాశం ఉందని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగల శంకర్,పి సి సి డెలిగేట్ విఠల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దర్పాల్ గంగాధర్,నాహుషా నాయక్, మార్కెట్ డైరెక్టర్ సాయిని అశోక్, రైతు సేవ సహకార సంఘం వైస్ చైర్మన్ యాదవ్ రావు,సి ఇ ఓ శ్రవణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యుడు చింతల్ హన్మండ్లు, లింగురం, ఉత్తమ్ మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం
# మెగా రక్తదాన శిబిరం

**ఆదిత్య హాస్పిటల్ కామారెడ్డి వారి సహకారంతో**

**ఆదివారం,ఉదయం 09 గంటల నుండి**



**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఆదిత్య హాస్పిటలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి, ఆదిత్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అజయ్ పేరాల లు విడుదల చేయడం జరిగింది.యువత ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆదిత్య హాస్పిటల్ వారి సహకారంతో తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని,దానికి సహకరిస్తున్న వైద్యశాల నిర్వాహకులు చిలువేరి మారుతి, డాక్టర్ అజయ్ పేరాల కు ఐవిఎఫ్, కామారెడ్డి రక్త దాతల సమూహం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి వందమంది రక్తదాతలకు హెల్మెట్లను,ప్రశంస పత్రాలను,కీ చైన్ లను అందజేయడం జరుగుతుందని మరిన్ని వివరాలకు 9492874006,9885707042 కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్, సలహాదారులు మందుల రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

## వడదెబ్బతో యువకుడు మృతి

**అంత్యక్రియలకు హాజరైన మాజీ జెడ్పిటిసి,సర్పంచ్ గైని శ్రీనివాస్**



**సదాశివనగర్, మే 21 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో పసుల శ్రీనివాస్ 35 సంవత్సరాల వయసుగల వ్యక్తి వడదెబ్బతో మంగళవారం మృతి చెందారు. గ్రామంలో బుధవారం జరిగిన అంత్యక్రియలకు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. హాజరై కుటుంబాన్ని ఓదార్చారు. కూలి పని చేసుకునే శ్రీనివాస్. ఎండ దెబ్బ తగలడంతో సాయంత్రం ఇంటికి చేరుకొని ఆకస్మాత్తుగా మృతి చెందాడని మృతుని అన్న మాజీ ఉప సర్పంచ్ పసుల సాయిలు. రోధిస్తూ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు. స్థానిక గ్రామ సర్పంచి గైని శ్రీనివాస్. ఉప సర్పంచ్ దాని రాజయ్య. భరోసా గ్రామ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కిషన్ రావు. మరియు జర్నలిస్ట్ గైని శ్రీకాంత్ ఉన్నారు.మృతి చెందిన పసుల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. వారికి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో భూంపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే పసుల శ్రీనివాస్. హఠాత్తుగా చనిపోవడంతో గ్రామంలో విషాద చాలు అలుముకున్నాయి మృతి చెందిన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఇంటికి పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ కుటుంబం రోడ్డు పైన పడింది అందరితో కలిసి ఉండే వ్యక్తి హఠాత్తుగా చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మొక్క జొన్న రైతుల గోస...కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ప్రభుత్వ జాప్యం

**మండల రైతుల ఆవేదన..**



**సదాశివనగర్, మే 21 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంట కొనుగోలు విషయంలో తీవ్ర జాప్యం చేస్తుండడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని సదాశివనగర్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్. అన్నారు. రైతులు పెద్ద ఎత్తున పంట సాగు చేయగా రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. అందించిన పంట ప్రస్తుతం కల్లాలలోనే ఉన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు మండలంలో నామమాత్రంగా ఏర్పాటు చేశారు. కాంటాలు కాక రైతులు ఆవేదన వ్యక్తం చూస్తున్నారు. వర్షాలు వచ్చే సూచనలు కనిపిస్తుండడంతో ఎండకు పంట తడిసి పోతుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాంటాలు ప్రారంభించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో కుప్రియాల్ రైతాంగం మరియు టిఆర్ఎస్ నాయకులు లింగం. సాయిలు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల ను కలిసిన మండల అధ్యక్షుడు




**సదాశివనగర్, మే 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను హైదరాబాదులో ని నివాసంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్. గారితో సదాశివనగర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాయ గౌడ్. కలిశారు.

ఈ సందర్భంగా సదాశివనగర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండల పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలను స్థానిక రాజకీయ పరిస్థితులను ఆమెకు వివరించారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. మండలంలోని కార్యకర్తలు నాయకులు ఐక్యంగా ఉంటూ ప్రజల ప్రక్షాళన పోరాడాలని కవిత ఈ సందర్భంగా సూచించారన్నారు. పార్టీ బలోపేతానికి సాయ గౌడ్. చేస్తున్న కృషిని అభినందించారు.

# ఉపాధి హామీ పనులు, అత్యంత ప్రాధాన్యంగా పూర్తి చేయాలి

పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్

**కామారెడ్డి ప్రతినిధి మే 20. (ప్రజాజ్యోతి)** హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ ఒ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, ఎస్ఇఆర్పి సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ గిరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం (నరేగ) కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, ప్రణాళికలో ఉన్న అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. నరేగా పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు.

ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ముఖ్యమంత్రి సుమారు 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన పనులను బుక్ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరంగా చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు సగటున రూ.30 కోట్లకు పైగా మెటీరియల్ కంపోనెంట్ నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించాలన్నారు. గత ఏడాది నీటి సంరక్షణ పనుల్లో పలువురు కలెక్టర్లు కేంద్ర ప్రభుత్వ అవార్డులు అందుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ ఏడాది మరింత ఎక్కువ పనులు జరుగుతున్నప్పటికీ పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడంతో రాష్ట్రం ప్రస్తుతం 10వ స్థానంలో ఉందన్నారు. చేపట్టిన వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పనితీరు తక్కువగా ఉన్న మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నరేగా పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి




గ్రామపంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించాలని, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. అర్హులైన వారందరికీ వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని సూచించారు.

చేయూత పెన్షన్‌ల సర్వే రాష్ట్రంలో మొత్తం 41 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, అందులో పోస్టల్ శాఖ ద్వారా 21 లక్షల మందికి నగదు రూపంలో పెన్షన్ పంపిణీ జరుగుతోందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో మరో 20 లక్షల మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్ జమ అవుతోందన్నారు. ఫేస్ రికగ్నిషన్ విధానం అమలుతో మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన లబ్ధిదారుల కారణంగా ఇప్పటికే సుమారు 20 వేల పెన్షన్లు తగ్గినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకుల ద్వారా పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులందరికీ లైవ్ అథెంటికేషన్ ప్రక్రియ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా చనిపోయిన లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. నగదు రూపంలో పెన్షన్ పంపిణీని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా సదరం కేంద్రాలు ఏర్పాటు చేసి దివ్యాంగుల అంచనా ప్రక్రియ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలో సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఇతర ఆధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 80 నుంచి 100 శాతం తీవ్ర దివ్యాంగత కలిగిన సుమారు 23 వేల మంది ఉన్నారని, కొత్త పింఛన్ల మంజూరులో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాల రికవరీపై ఎస్ఇ ఆర్పి సీఈఓ దివ్య మాట్లాడుతూ ఎన్‌పీఏలను సున్నాకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని తెలిపారు. ముఖ్యంగా స్త్రీనిధి రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. బ్యాంకు రుణాల మంజూరు, స్త్రీనిధి రుణాల మంజూరు మరియు చెల్లింపులు, ఎన్‌పీఏల నియంత్రణపై ప్రతి నెల జిల్లా కలెక్టర్లు ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) అమలుకు సంబంధించి కొత్త జీవో విడుదలైందని, ఈ పథకం అమలు బాధ్యత గ్రామీణాభివృద్ధి శాఖకు బదిలీ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకం అమలుకు ఎంపీడీవోలే నోడల్ అధికారులని పేర్కొన్నారు. కుటుంబ పోషకుడిని కోల్పోయిన పేద కుటుంబాలకు ఈ పథకం కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. ఇతర బీమా పథకాల ప్రయోజనం లేని ప్రతి అర్హ కుటుంబానికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలంటూ మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పెండింగ్ దరఖాస్తుల ప్రాధాన్యత క్రమాన్ని ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఎంపీడీవోలు, ఏపీఎంలతో మాట్లాడుతూ రాబోయే 40 రోజులు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య తక్కువగా ఉన్న భిక్కనూరు, బీబీపేట, బిచ్కుంద, సదాశివనగర్ తదితర మండలాల్లో ఎందుకు కూలీల సంఖ్య తగ్గిందో సమీక్షించారు. రేపటి నుంచి జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా ఉదయం 6.30 గంటలకే ఫీల్డ్‌లో ఉండాలని, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈఓ చందర్, డీపీఓ మురళి, డీఆర్‌డీఓ సురేందర్, మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నాగిరెడ్డిపేట్,మే20(ప్రజాజ్యోతి);** ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలి పని చేస్తూ ఎండ దెబ్బకు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయంను అందజేశారు.మండలంలోని జప్తి జనకం పల్లి గ్రామంలో 2024 సంవత్సరంలో భూమని రాములు ఉపాధి హామీ పని చేస్తూ వడదెబ్బకు మృతి చెందగా అతని భార్యా భూమని సాయవ్వ కు రెండు లక్షల చెక్కును గ్రామ సర్పంచ్ వర్షిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నారాయణగిరి మార్కండేయ ఆలయంలో ఘనంగా అన్నాభిషేకం, సామూహిక సత్యనారాయణ వ్రతం

**గాంధారి, మే 20 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని నారాయణగిరి కొండపై వెలసిన మార్కండేయ స్వామి ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శివలింగానికి ప్రత్యేక అన్నాభిషేకం, అలంకరణ, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనేక కుటుంబాలు ఒకేచోట చేరి భక్తి భావంతో స్వామివారిని పూజించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.అలాగే ఆలయంలో ప్రతిరోజు నిత్య పూజలు, అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శివభక్తులు, కులబంధువులు, పద్మశాలి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుంటుకు అశోక్, అధ్యక్షుడు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షులు సామల రాజు, కోశాధికారి తాటిపాముల శివ, కార్యదర్శులు సామల విజయ్, కొమ్ముల సంజువ్ తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా మది తీర ప్రాంతంలో పర్యటించిన కేంద్ర జల బృందం.



**నాగిరెడ్డిపేట్,మే20(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండలంలో ప్రవహిస్తున్న మంజీరా నది తీరా ప్రాంతాలను కేంద్ర జలాల కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ రూపేష్,అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవ్ బుధవారం సందర్శించి పర్యటించారు. మంజీర నది తీర ప్రాంతంలోని గ్రామాలైన తాండూరు, మాటూరు,ఆత్మకూర్ జలాల్ పూర్, రుద్రారం గ్రామ శివారులో నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. మంజీరా నదికి ఆగస్టు నుంచి నవంబర్ వరకు వరద నీరు వస్తుందని ఆ వరద ఉధృతిలో మంజీరా ఉప్పొంగి తీర ప్రాంతాలను ముంపునకు గురి చేస్తుందని, ఆ ముంపు ప్రాంతంలో నీరు నిల్వ ఉంటుందని, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ధ్రువీకరించడంతో ఈ బృందం పర్యటించి అందుకు గల కారణాలను అన్వేషించినట్లు ఇరిగేషన్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు. వారి వెంట ఇరిగేషన్ ఏఈ అక్షయ్, సిబ్బంది తీర ప్రాంత రైతులు ఉన్నారు.ం

# పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సందర్శన

మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి



**సదాశివనగర్, మే 21 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఇండ్లు లేని ప్రజలకు ఇల్లు నిర్మించుకునేందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ను మల్లుపేట్, ముడేగాం గ్రామాల్లో నిర్మించుకుంటున్న ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడుతూ వస్తున్న వానకాలం దృష్టిలో ఉంచుకొని త్వరగా నిర్మించుకోవాలని లబ్ధిదారులతో చర్చించడం జరిగింది తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి. మన ఎల్లారెడ్డి అసెంబ్లీ ముద్దుబిడ్డ మదన్మోహన్ రావు. ఫోటోలను గృహప్రవేశ సమయంలో ఇందిరమ్మ గృహంలో ఉంచాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం గురించి 06 గ్యారంటీల పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా నాయకులందరూ కలిసి పని చేయాలని గ్రామాల సీనియర్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. సదాశివనగర్ మండల అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు ప్రజల పక్షాన ఎల్లవేళలా పార్టీకి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు పేట్ సర్పంచ్ గ్రామ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపూర్ వద్ద కొనుగోలు కేంద్రంలో హమాలీలు, రైతులకు వో ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

## ఎండల తీవ్రత నుంచి రక్షణకు గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు

**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వినీల ఆధ్వర్యంలో హమాలీలు, రైతులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. మండుతున్న ఎండల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న హమాలీలు, ధాన్యం తీసుకొస్తున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రస్తుతం జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ రైతులు ఉదయం నుంచే ధాన్యం తరలింపులో నిమగ్నమవుతున్నారు. అలాగే హమాలీలు కూడా గంటల తరబడి ఎండలోనే బస్తాల ఎత్తిపోతల పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో డీహైడ్రేషన్, వడదెబ్బ వంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ తరఫున వో ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వినీల నరేష్ మాట్లాడుతూ రైతు కష్టమే దేశానికి అన్నపూర్ణ అని, రైతుల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు, హమాలీలు తప్పనిసరిగా తగినంత నీరు తాగాలని, ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ తరపున తాగునీటి



సదుపాయం, నీడ ఏర్పాట్లు వంటి చర్యలు కూడా చేపడుతున్నామని తెలిపారు. రైతులు మాట్లాడుతూ ఎండల సమయంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం ఎంతో ఉపయోగకరమని, గ్రామపంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయం తమకు ఊరటనిచ్చిందని తెలిపారు. హమాలీలు కూడా తమ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని చేసిన ఈ కార్యక్రమానికి సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు, హమాలీలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**రాజన్న సిరిసిల్ల :** ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ,గోదాంల వినియోగం,తూకం వేసిన బస్తాల తరలింపు,వాహనాలు,హమాలీల సంఖ్య పెంపు,మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్,ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం,సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం,తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,పౌర సరఫరాల,సహకార శాఖ,గ్రామీణాభివృద్ధి శాఖ,మెప్మా,వ్యవసాయ,తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని,చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని,రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి,ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం,దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్,మిల్లులు,అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.

# రాజంపేటలో యువ గృహిణి అదృశ్యం

-- ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన
మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు -- సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి



**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి** రాజంపేట గ్రామానికి చెందిన ఓ యువ గృహిణి అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన బాయికాడి మమత (28), భర్త కిరణ్, కులం చాకలి, వృత్తి గృహిణి, ఈ నెల 20-05-2026 తేదీన ఇంట్లో కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మమత ఉదయం వరకు ఇంట్లోనే ఉండి అనంతరం ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆమె మొబైల్ ఫోన్ అందుబాటులో లేకపోవడంతో బంధువుల ఇళ్లు, పరిచయస్తుల వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లో గాలించినా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో బాయికాడి మమత వంకాయ రంగు చుడిదార్, వంకాయ రంగు ప్యాంటు, వంకాయ రంగు చున్నీ ధరించి ఉన్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె శరీరాకృతి, దుస్తుల వివరాలను పోలీసులు నమోదు చేసుకొని గాలింపు చర్యలు చేపట్టారు. బాయికాడి మమత తల్లి బాయికాడి నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజంపేట ఎస్ఐ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఫుటేజీలు, పరిసర ప్రాంతాల సమాచారం సేకరిస్తూ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా రాజంపేట పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ బాయికాడి మమత ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే రాజంపేట ఎస్ఐ మొబైల్ నెంబర్ 8712686158 కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అందించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. అదృశ్యమైన మహిళ క్షేమంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రార్థిస్తున్నారు. గ్రామంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారగా, పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు.

# రాజంపేట రైతు వేదికలో ఎన్నికల అవగాహన సమావేశం

సర్పంచులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహసీల్దార్ కీలక సమావేశం
ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు, డబుల్ ఓటర్ల తొలగింపుపై విస్తృత చర్చ



**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి** రాజంపేట రైతు వేదికలో ఈరోజు తహసీల్దార్ గారి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపడుతున్న ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్ )పై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు ఓటరు జాబితా రూపకల్పనలో పాటించాల్సిన విధానాలపై విస్తృతంగా చర్చించారు సమావేశంలో ముఖ్యంగా ఫాం 6, ఫాం 7, ఫాం 8 దరఖాస్తుల ప్రాముఖ్యతను వివరించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను ఓటర్లుగా నమోదు చేయడం, ఓటర్ల పేర్లలో తప్పులు సవరించడం, ఇతర ప్రాంతాలకు మారిన లేదా మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి అంశాలపై అధికారులచే పూర్తి వివరాలు తెలియజేయబడ్డాయి. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో అనర్హులు, డబుల్ ఓటర్లు, బోగస్ ఓటర్లను గుర్తించి తొలగించడం ద్వారా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా హౌస్ టు హౌస్ సర్వే ద్వారా ట్లర్ ఓటర్లు, డబుల్ ఓటర్ల గుర్తింపు ప్రక్రియపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. గ్రామ స్థాయిలో సిబ్బంది సమగ్రంగా పరిశీలనలు నిర్వహించి నిజమైన ఓటర్ల వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బి ఎల్ ఏ (బూత్ లెవల్ ఏజెంట్ లను నియమించుకోవాలని సూచించారు. బి ఎల్ ఏ లు ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, ఓటరు జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి అధికారులకు తెలియజేయడం ద్వారా పారదర్శక ఎన్నికలకు తోడ్పడవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశం ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక ఎన్నికల నిర్వహణ, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీ లక్ష్యంగా విజయవంతంగా కొనసాగింది. సమావేశంలో మండలంలోని సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పార్టీ ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడిలో అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం ముగింపు వేడుకలు

మార్ నైవేద్యం, అన్నసంతర్పణ, ఒడి బియ్యం, భజన కార్యక్రమాలతో ఆలయం వద్ద భక్తుల సందడి



**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం ముగింపు సందర్భంగా నిర్వహించిన మార్ నైవేద్యం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడగా, ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా మంగళ వాయిద్యాలు, భక్తి గీతాలు, జైజైధ్వానాలతో మార్మోగిపోయింది.

గ్రామ ప్రజలు తెల్లవారుజాము నుంచే కుటుంబ సమేతంగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా ఒడి బియ్యం పెట్టుట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి గ్రామానికి సుఖశాంతులు కలగాలని ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు సమీప ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, భోజన వసతి, ప్రసాద వితరణ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించారు.

అలాగే ఆలయ ప్రాంగణంలో భజన భక్త మండలి సభ్యులు నిర్వహించిన భజన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అమ్మవారి కీర్తనలు, దాసర పాటలు, భక్తి గేయాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. భక్తులు భజనల్లో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ పాల్గొనడం విశేషం.

కార్యక్రమంలో ఆలయ అర్చకులు మొగోల్ల సాయి గౌడ్, రామా గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విశేష కృషి చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సంవత్సరం ఎల్లమ్మ జాతర, కళ్యాణం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యక్షులు కడారి రాజమల్లు, క్యాషియర్ కనుకంటి సాయిలు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో కార్యక్రమం ఘన విజయవంతమైందన్నారు. భజన మండలి సభ్యులు కొప్పుల పెంటయ్య, కొప్పుల రాజు, కొత్త రాజయ్య, కొత్త లింగం, చిందం రాజయ్య, గంగయ్య, బీరయ్య భక్తి గీతాలతో కార్యక్రమానికి ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. వారి భజనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, భజన భక్త మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావనకు ఈ వేడుకలు నిదర్శనంగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు. ముగింపు వేడుకల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా, గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## షాబ్దిపూర్ గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎంపీఓ త్రివేద్

నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డ్ పరిశీలన





**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం షాబ్దిపూర్ గ్రామంలో ఎంపీఓ త్రివేద్ ఆకస్మికంగా పర్యటించి గ్రామంలోని నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయం, రికార్డులు మరియు డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. గ్రామ అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, పంచాయతీ పరిపాలనపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. మొదటగా గ్రామ నర్సరీని సందర్శించిన ఎంపీఓ మొక్కల పెంపకం, సంరక్షణ, నీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. మొక్కలను సక్రమంగా సంరక్షిస్తూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనుల వివరాలు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన సందర్భంగా చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ పద్ధతులను పరిశీలించి గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు మరింత శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కట్టుబడి పనిచేస్తోందని, అధికారులు సూచించిన అంశాలను అమలు చేస్తామని తెలిపారు. గ్రామ సెక్రటరీ లింగం గ్రామంలోని అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎంపీఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోర్టు విచారణలకు హాజరు కాకపోవడంతో వ్యక్తి అరెస్ట్

-- నిజామాబాద్ జైలుకు తరలింపు
ఎన్ బి డబ్లు అమలు చేసిన పోలీసులు -- కోర్టు ఆదేశాలను గౌరవించాలని ప్రజలకు సూచన




**కామారెడ్డి రూరల్ మే 20 ప్రజా జ్యోతి** రాజంపేట మండలం బస్వానపల్లి గ్రామానికి చెందిన బుర్రి నడిపొల్ల సాయిలు (50), తండ్రి బస్వయ్యపై గతంలో నమోదైన కేసుకు సంబంధించి కోర్టు విచారణలకు పదేపదే గైర్హాజరు అవుతూ వస్తున్నాడు. పలుమార్లు సమన్లు జారీ చేసినప్పటికీ కోర్టుకు హాజరు కాకపోవడంతో గౌరవ న్యాయస్థానం తీవ్రంగా పరిగణించి అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్ బి డబ్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టి బుర్రి నడిపొల్ల సాయిలును అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతనిని గౌరవ కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు ఆదేశాల మేరకు నిజామాబాద్ జైలుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ కోర్టు ఆదేశాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గౌరవించాలని సూచించారు. కేసులకు సంబంధించిన విచారణ తేదీలకు హాజరు కాకపోతే కోర్టులు ఎన్ బి డబ్లు లు జారీ చేసే అవకాశముందని, తద్వారా అరెస్టులు, జైలు శిక్ష వంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టపరమైన వ్యవహారాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. కోర్టు నుంచి వచ్చే సమన్లు, నోటీసులను గౌరవిస్తూ సమయానికి హాజరవడం ద్వారా అనవసర ఇబ్బందులు, అరెస్టులు మరియు చట్టపరమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రజలు చట్టంపై అవగాహన పెంపొందించుకుని న్యాయవ్యవస్థకు సహకరించాలని పోలీసులు కోరారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరూ న్యాయస్థానాల పట్ల గౌరవంతో వ్యవహరించాలని సూచించారు.

## గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్** వనస్థలిపురంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సౌదాని భూమన్న యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క రాఘవేందర్ రెడ్డితో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సర్పంచులు హాజరయ్యారు. సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ నిధుల విడుదల, స్థానిక సంస్థలకు మరింత అధికారాల కల్పన, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, సర్పంచుల హక్కులను పరిరక్షించే దిశగా సంఘం రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యాచరణ చేపడుతుందని తెలిపారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సర్పంచులు తమ ప్రాంతాల్లో ఎదురవుతున్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించి పరిష్కార మార్గాలపై సూచనలు చేశారు. ఉపసర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ వెంటనే రద్దు చేయాలి. 3,74 రాజ్యాంగ సవరణలు ప్రకారం 29 అంశాలు వాతంత్ర పంచాయితీలకు బదలాయించాలి. పంచాయితీలను స్థానికప్రభుత్వాలుగా గుర్తించాలి. ఏకగ్రీవంగా ఎన్నికైన 2134 గ్రామపంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన నజరానాను తక్షణమే విడుదల చేయలి. గ్రామ పంచాయితిలలో వీధి దీపములు, మంచినీటి పథకములకు విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి.

## బిజినెస్

## ఈవీలకు మారే ఉద్యోగులకు హైదరాబాద్ ఐటీ కంపెనీ ఆఫర్



ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు , హైదరాబాద్‌కు చెందిన టెక్ సంస్థ అజా కన్సల్టింగ్ సర్వీసెస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) కొనుగోలు చేసే తమ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈవీ కార్లు కొనుగోలు చేసే ఉద్యోగులకు రూ.10 వేల ప్రోత్సాహకం, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే వారికి రూ.5 వేల ప్రోత్సాహకం అందజేస్తామని ఆ కంపెనీ సీఈఓ ఫణిరాజ్ జలిగామ ప్రకటించారు. పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో పర్యావరణ హితమైన ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవల ఇజ్రాయెల్--ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయని, దాంతో ప్రధాన మంత్రి కార్ పూలింగ్‌ను ప్రోత్సహించడంతో పాటు పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారాలని, ప్రజా రవాణా వ్యవస్థను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారని ఫణిరాజ్ తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా దేశ విదేశీ మారక నిల్వలను ఆదా చేయవచ్చన్నారు. ప్రధాని విజన్‌కు అనుగుణంగా ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు సంస్థలో 'గ్రీన్ పాలసీ' /'ఈవీ పాలసీ'ను అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఉద్యోగులు స్వచ్ఛమైన, ఇంధన పొదుపు కలిగిన రవాణా మార్గాలను ఎంచుకునేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు

### యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు

మహారాష్ట్రకు చెందిన సహకార బ్యాంకింగ్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సామాన్య డిపాజిటర్ల ప్రయోజనాలే పరమావధిగా పనిచేసే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు చేపడుతోంది. మహారాష్ట్ర, ఫాల్టాన్‌కు చెందిన 'యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్' లైసెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ఆర్‌బీఐ అధికారిక ప్రకటన విడుదల చేసింది. మంగళవారం పని వేళలు ముగిసినప్పటి నుంచి ఈ బ్యాంక్ ఎలాంటి బ్యాంకింగ్ కార్యకలాపాలు (డిపాజిట్లు స్వీకరించడం, రుణాల చెల్లింపులు వంటివి) నిర్వహించకూడదని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

**లైసెన్స్ రద్దుకు కారణాలు**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949లోని కీలక నిబంధనలను పాటించడంలో యశ్వంత్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పూర్తిగా విఫలమైందని ఆర్‌బీఐ పేర్కొంది. ఆర్‌బీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంక్ వద్ద ప్రస్తుతం ఉన్న ఆర్థిక వనరులు, సంపాదన సామర్థ్యం దాని ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేయడానికి సరిపోవు. బ్యాంక్ భవిష్యత్తులో లాభాల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

# ఐఐటీ-బీ.. ఆఫర్లు తగ్గినా.. పెరిగిన ప్యాకేజీలు!

ప్రపంచవ్యాప్తంగా ఐటీ, టెక్నాలజీ రంగాల్లో ఒడిదొడుకులు ఉన్నప్పటికీ దేశీయ ప్రతిష్టాత్మక విద్యాసంస్థ 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ - బాంబే' (ఐఐటీ-బీ) తన సత్తాను చాటుకుంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్లేస్‌మెంట్ నివేదికను ఐఐటీ బాంబే తాజాగా విడుదల చేసింది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మొత్తం ఉద్యోగ ఆఫర్ల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ విద్యార్థులకు లభించిన సగటు, మధ్యస్థ వేతన ప్యాకేజీలు మాత్రం 10 శాతానికి పైగా పెరగడం విశేషం. జులై 2024 నుంచి జూన్ 2025 మధ్య రెండు విడతలుగా ఈ ప్లేస్‌మెంట్ ప్రక్రియ సాగింది.



**తగ్గిన ఆఫర్లు.. పెరిగిన డిమాండ్**

ఈ ఏడాది ప్లేస్‌మెంట్ సీజన్‌లో విద్యార్థులు మొత్తం 1,422 ఉద్యోగ ఆఫర్లను అంగీకరించారు. ఇందులో అంతర్జాతీయ కంపెనీలు ఆఫర్ చేసిన 65 గ్లోబల్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ఐఐటీ-బీలో ఈసారి రిజిస్టర్ చేసుకున్న విద్యార్థుల సంఖ్య స్వల్పంగా 2% పెరిగి 2,469 కి చేరింది. వీరిలో 2,040 మంది విద్యార్థులు రెండు దశల్లోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. అయితే, కొన్ని గ్లోబల్ కంపెనీలు నియామకాల్లో ఆచితూచి వ్యవహరించడంతో మొత్తం ఆఫర్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే సుమారు 3.5% మేర తగ్గింది. భారీ ప్యాకేజీలు సాధించిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉద్యోగం సాధించిన వారి సగటు వార్షిక వేతనం రూ.26.45 లక్షలుగా ఉంది.

**రంగాల వారీగా నియామకాలు**

ఇంజినీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలు ఎప్పటిలాగే సింహభాగాన్ని ఆక్రమించగా.. కన్సల్టింగ్, ఫైనాన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ రంగాలు గట్టి పోటీనిచ్చాయి.

| రంగం | కంపెనీల సంఖ్య | లభించిన ఆఫర్లు |
|---|---|---|
| ఇంజినీరింగ్ విభాగం | 96 | 429 |
| ఐటీ | 124 | 393 |

గమనిక: ఐటీ రిక్రూటర్లలో 99 కంపెనీలు కేవలం కోర్ సాఫ్ట్‌వేర్ పాత్రల కోసమే విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి.

**బీటెక్, కంప్యూటర్ సైన్స్‌దే జోరు**

కోర్సుల వారీగా చూస్తే బీటెక్, డ్యూయల్ డిగ్రీ విద్యార్థులకు కంపెనీల నుంచి భారీ డిమాండ్ వ్యక్తమైంది. బీటెక్‌కు సంబంధించి దాదాపు 82 శాతం ప్లేస్‌మెంట్ రేటు నమోదైంది. డ్యూయల్ డిగ్రీ పరంగా 80 శాతం మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. 72 శాతానికి పైగా ఎంటెక్ విద్యార్థులు ప్లేస్‌మెంట్లు పొందారు. అత్యంత డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో రిజిస్టర్ చేసుకున్న 277 మంది విద్యార్థులలో 258 మంది అత్యుత్తమ ప్యాకేజీలు పొందారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలు కూడా మెరుగైన ప్లేస్‌మెంట్ గణాంకాలను నమోదు చేశాయి.

**పీహెచ్‌డీల చూపు.. స్టార్టప్‌ల వైపు!**

ఇతర రెగ్యులర్ కోర్సులతో పోలిస్తే పీహెచ్‌డీ విద్యార్థుల ప్లేస్‌మెంట్ గణాంకాలు తక్కువగా ఉన్నాయి. అయితే దీనికి కారణం ఉద్యోగాలు లేకపోవడం కాదు; గ్రాడ్యుయేటింగ్ పరిశోధకులు కార్పొరేట్ ఉద్యోగాల కంటే పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లు, సొంతంగా స్టార్టప్ వెంచర్లను ప్రారంభించడానికే మొగ్గు చూపడం వల్లనేనని నివేదిక స్పష్టం చేసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో కోలుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో ఓ దశలో 600కు పైగా పాయింట్ల నష్టాలను చవిచూసిన నిఫ్టీ లాభాల్లో ముగియడం గమనార్హం. ఆసియా మార్కెట్‌లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్‌లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 74,806. 49 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 75,200.85) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,529.41 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివర్లో కోలుకుని 117.54 పాయింట్ల లాభంతో 75,318.39 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 41 పాయింట్ల లాభంతో 23,659 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 96.83గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బీఈఎల్, టెక్ మహీంద్రా, ఎటెర్నల్, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4491 డాలర్ల వద్ద



# పాక్‌కు ఘోర పరాభవం..

# చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్

పాకిస్తాన్ టెస్ట్ జట్టుకు ఘోర పరాభవం? ఎదురైంది. తొలిసారి ఈ జట్టు బంగ్లాదేశ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. సిల్హెట్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 78 పరుగుల తేడాతో ఓడటంతో 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ 104 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి ఎగబాకింది. ఈ క్రమంలో ఆ జట్టు భారత్‌ను సైతం కిందకు (ఆరో స్థానానికి) నెట్టింది. ఆసీస్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, శ్రీలంక టాప్-4 జట్లుగా కొనసాగుతున్నాయి. ఈ ఓటమితో పాక్ మరింత పతనమై ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఈ గెలుపు బంగ్లాదేశ్‌కు పాక్‌పై వరుసగా నాలుగవది. అంతకుముందు రెండు టెస్ట్‌లకు బంగ్లాదేశ్ పాక్ గడ్డపైనే గెలిచింది. ఈ ఏడాది మార్చ్‌లో బంగ్లా జట్టు పాక్‌ను వన్డే సిరీస్‌లోనూ ఓడించింది.



**రిజ్వాన్ పోరాటం వృథా**

437 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 316-7 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన పాక్.. కొద్దిసేపటిలోనే మిగిలిన 3 వికెట్లు కోల్పోయి 358 పరుగుల వద్ద ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్ మొహమ్మద్ రిజ్వాన్ (94) పాక్‌ను గట్టెక్కించే ప్రయత్నంలో విఫలమయ్యాడు. అతని పోరాటం వృథా అయ్యింది. తైజుల్ ఇస్లాం (34.2-4-120-6) అద్భుత ప్రదర్శనలతో పాక్ పతనాన్ని శాశించాడు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ చేసి తొలి ఇన్నింగ్స్‌లో 278 పరుగులకు ఆలౌటైంది. లిటన్ దాస్ (126) సెంచరీతో కదంతొక్కాడు. పాక్ బౌలర్లలో ఖుర్రమ్ షెహజాద్ (17-1-81-4), మొహమ్మద్ అబ్బాస్ (16-3-45-3) రాణించారు. అనంతరం పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. బాబర్ ఆజం (68) ఒక్కడే రాణించడంతో అతి కష్టంమీద 232 పరుగులు చేసింది. బంగ్లా బౌలర్లలో తైజుల్, నహిద్ రాణా తలో 3, తస్కిన్, మెహిది హసన్ మిరాజ్ చెరో 2 వికెట్లతో పాక్ ఆట కట్టించారు. కీలక ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ ఈ ఇన్నింగ్స్‌లోనూ తొలుత తడబడినప్పటికీ.. ఆతర్వాత అనూహ్యంగా పుంజుకుంది. ముష్ఫిఫర్ రహీం? (137) సూపర్ సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా బంగ్లాదేశ్ 390 పరుగుల భారీ స్కోర్ చేసి పాక్‌కు 437 పరుగుల టార్గెట్ సెట్ చేసింది. ఛేదనలో రిజ్వాన్ సహా షాన్ మసూద్ (71), సల్మాన్ అఘా (71) అర్ధ సెంచరీతో రాణించినా పాక్‌ను గట్టెక్కించలేకపోయారు.

### 'కశ్మీరీ అని చులకన.. అందుకే ఎంపిక చేయలేదా?'

ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే భారత జట్టు స్వదేశంలో అఫ్గానిస్తాన్‌తో టెస్టు, వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ సెలెక్షన్ కమిటీ మంగళవారం గిల్ నేతృత్వంలో 15 మందితో కూడిన టీమిండియాను ప్రకటించింది. సీనియర్లతో పాటు ప్రిన్స్ యాదవ్, మానవ్ సుతార్, హర్ష్ దూబే, గుర్‌నూర్ బ్రార్ వంటి కొత్త ముఖాలకు బీసీసీఐ చోటు కల్పించింది. అయితే దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణించిన జమ్మూ కశ్మీర్ క్రికెటర్ అకిబ్ నబీని సెలెక్టర్లు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2025-26 రంజీ సీజన్‌లో జమ్మూ కశ్మీర్‌కు ప్రాతినిధ్యం వహించిన అకిబ్ నబీ 10 మ్యాచ్‌ల్లోనే 60 వికెట్లు తీశాడు. తద్వారా ఫైనల్లో కర్ణాటకను ఓడించి జమ్మూ కశ్మీర్ టైటిల్ అందుకోవడంలో అకిబ్ నబీ కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ అకిబ్ నబీని ఎంపిక చేయకపోవడంపై రాజకీయ వివాదం అలుముకుంది. అకిబ్ నబీ కశ్మీర్‌కు చెందిన వ్యక్తి అన్న చులకన భావంతోనే బీసీసీఐ అఫ్గానిస్తాన్‌తో టెస్టుకు భారత జట్టుకు ఎంపిక చేయలేదంటూ కశ్మీర్‌కు చెందిన రాజకీయ నేత, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన వహీద్ ఉర్ రెహమాన్-పరా సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వయానా దేశ ప్రధాని, ప్రజల చేత శెభాష్ అనిపించుకున్న అకిబ్ నబీ సంచలన ప్రదర్శన బీసీసీఐ కళ్లకు కనిపించలేదా అంటూ వహీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## స్పోర్ట్స్

### క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసి చరిత్ర సృష్టిస్తాడు.. వైభవ్ సూర్యవంశీపై కుంబ్లే ప్రశంసలు



**న్యూఢిల్లీ:** టీనేజ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీపై.. మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసలు కురిపించారు. విండీస్ బ్యాటర్ క్రిస్ గేల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా వైభవ్‌కు ఉన్నట్లు చెప్పారు. సూర్యవంశీ తన బ్యాటింగ్ శైలితో ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉన్నది. అయితే ఆ రికార్డును సూర్యవంశీ అధిగమిస్తాడని కుంబ్లే అభిప్రాయపడుతున్నారు. మంగళవారం లక్నోతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆరు సిక్సర్లు కొట్టాడు. దీంతో ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సూర్యవంశీ 53 సిక్సర్లు బాదాడు. అయితే గతంలో క్రిస్ గేల్ ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు బాదాడు. ఇక ఆ సిక్సర్ల రికార్డును బ్రేక్ చేసే అవకాశం సూర్యవంశీకి ఉన్నట్లు కుంబ్లే పేర్కొన్నారు. ఆర్ఆర్ జట్టుకు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడనున్నది, ఒకవేళ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే, అప్పుడు గేల్ రికార్డును కచ్చితంగా సూర్యవంశీ బ్రేక్ చేస్తాడని కుంబ్లే అన్నారు. వైభవ్‌కు సిక్సర్లు కొట్టే సత్తా ఉందని, అతను కవర్ మీదుగా చాలా ఈజీగా సిక్సర్ కొడుతున్నాడని, దిగ్వేశ్ రాథీ బౌలింగ్‌లో పలుమార్లు ఆ షాట్ ఆడాడనని, ఆ ట్యాలెంట్‌ను పొగిడేందుకు తనకు మాటలు రావడం లేదని కుంబ్లే అన్నారు. చాలా స్పెషల్ ట్యాలెంట్ ఉందని చెప్పారు. అతని మైండ్‌సెట్ కూడా చాలా భిన్నంగా ఉందని, మాట్లాడిన ప్రతిసారీ చాలా పరిపక్వతతో మాట్లాడినట్లుగా ఉంటుందన్నారు. చిన్న వయసులోనే అతను పెద్ద స్టార్ అయిపోయాడని, కానీ చాలా ఒదిగా ఉంటున్నాడని, అంటే చాలా సుదీర్ఘమైన కెరీర్‌కు అతను సిద్ధమైనట్లు తెలుస్తోందని కుంబ్లే అభిప్రాయపడ్డారు.



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

తారక్ కెరీర్ మొదలైందిలా..

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



## చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967